# శ్రీరామ్ బయోసీడ్ జనటిక్స్ వారి హైబ్రీడ్ టమోటా రక్ష ఆవిష్కరణ

మైదుకూరు,జూన్ 26:డీసీఎం శ్రీరామ్‌లిమిటెడ్ విత్తనవిభాగమైన శ్రీరామ్ బయోసీడ్ జనటిక్స్ ఒక నూతన సాంకేతికత ద్వారా రూపొందించిన అధిక దిగుబడి ఇచ్చే హైబ్రీడ్‌రకం టమోటా రక్ష అనే నూతన విత్తనాన్ని బుధవారం మైదుకూరు పట్టణంలోని లక్ష్మివెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో కంపెనీ అధికారులు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తమ కంపెనీ పరిశోధన, అభివృద్ధి క్షేత్రంలో ఈసీడ్‌ను తయారుచేశామని వారు తెలిపారు. టమోటాలో పొడుగుకాయ రకాలైన బయో 2182, 2071 అనే రకాలు తయారుచేసి మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో విక్రయించడం జరిగిందన్నారు. తమ పరిశోధన కేంద్రంలో టమోటా, బెండ, మిరపలతోపాటు అధికదిగుబడి ఇచ్చే పలు రకాల కూరగాయల విత్తనాలు తయారు చేశామన్నారు. ఈ టమోటా రక్ష విత్తనం తెగుళ్లను తట్టుకుని ఆకర్షనీయమైన రంగు, ఒకే రకమైన ఆకారంతో సమానమైన కాయ పరిమాణం కలిగివుండి ఎండలను తట్టుకుని కూడా రైతులకు అధిక దిగుబడి, లాభాలు తెస్తుందని వారు తెలిపారు.